ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
గురువారం | 30 | మే | 2024 పేజీలు: 4

# గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## ఎస్ఐ కే.సత్యనారాయణ



తిరుమలగిరి మే 29 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో అక్రమంగా గుట్కా అమ్మకాలు జరుపుతున్న మూడు షాపులపై పోలీసులు రైడ్ నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం గుట్కాలు పాన్ పరాకులు నిషేధించిందని ఎవరైనా అక్రమంగా అమ్మకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ సత్యనారాయణ గౌడ్ అన్నారు కార్యక్రమంలో సైదులు పిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విత్తనాలు సకాలంలో సరఫరా చేయాలి



## రైతులెవరు అధైర్యపడవద్దు.

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.

సూర్యాపేట కలెక్టరేట్,మే 29(ప్రజాజ్యోతి):పచ్చి రొట్టె విత్తనాలు మరియు పత్తి విత్తనాల సరఫరా పైన జిల్లా వ్యవసాయ అధికారితో వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లాలో పచ్చి రొట్టె మరియు పత్తి విత్తనాల సరఫరా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకాలంలో విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు.జిల్లాకు ఇప్పటివరకు 1150 క్వింటాల జీలుగు విత్తనాలు ఇట్టి విత్తనాలు జిల్లాలో వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన 39 కేంద్రాల ద్వారా(పి ఎ సి ఎస్/ఏ ఆర్ ఎస్ కె)జిల్లా వ్యాప్తంగా పంపిణీ జరుగుతా ఉంది అదనంగా కూడా ఎక్కడన్నా అవసరం ఉన్నచోట అదనంగా కూడా సరఫరా చేయుటకు ఏర్పాటు చేయుచున్నారు,అదేవిధంగా జిల్లాలో 40,000 పత్తి విత్తనాలకు సంబంధించిన ప్యాకెట్లు వివిధ మండలాల్లో డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి.జిల్లాలోని రైతుల అవసరాల మేరకు తగినన్ని పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నవి ఎక్కడైనా అదనంగా కావాల్సి వచ్చినా కూడా సరఫరా చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నారు కావున రైతు సోదరులు ఇట్టి విత్తనాలు సరఫరాపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు రైతుల అవసరాల మేరకు సరఫరా చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.రైతు సోదరులు ఇట్టి విత్తనాలు ..మిగతా 2లో



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

## ఎస్ వెంకన్న మండల వ్యవసాయ అధికారి

కొండ మల్లేపల్లి, మే 29, ప్రజా జ్యోతి:కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రంలో మండల వ్యవసాయధికారి ఎస్. వెంకన్న బుధవారం రోజున పలు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాల విక్రయాల్లో రైతులకు నకిలీ, లూజ్, గుర్తింపు పొందని పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా అధీకృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొన్న తర్వాత రసీదును తీసుకోవాలని వారు సూచించారు.

# కబ్జాల నుంచి చెరువు శిఖం భూమిని కాపాడాలి

## సిపిఎం డిమాండ్

మిర్యాలగూడ,మే 29,( ప్రజా జ్యోతి ): కబ్జాల నుండి చెరువు శిఖం భూములను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణ శివారులో ఉన్న పందిళ్లపల్లి చెరువు శిఖం భూములను ఆక్రమణ గురవుతుండగా ఆ భూములను సిపిఎం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 118 సర్వే నెంబర్లు సుమారు 203 ఎకరాలు చెరువు భూమి ఉందని 114 సర్వే నెంబర్లలో సుమారు 128 ఎకరాలు బంచరాయ భూమి ఉందని తెలిపారు. భూములను ప్రస్తుతం కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. 114 సర్వే నెంబర్లులో బంచరాయి భూమి పూర్తిగా ఆక్రమణకు గురైందని, ఇప్పుడు చెరువు శిఖం 118 సర్వే నెంబర్లులో భూములను కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పట్టా భూమి ఉందని సాకుతో చెరువు శిఖం భూములను చదును చేసి కబ్జా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరించడం పై అనుమానాలు కలుగుతున్నాయన్నారు. మిర్యాలగూడ నియోజవర్గంలోని ఆయా మండలాలలో చెరువుల సమీపంలో భూములను కబ్జా చేయడమే కాకుండా పూడికతీత పేరిట అనుమతులు లేకుండానే మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు వ్యతిరేకంగా చెరువు మట్టిని పెద్ద ఎత్తున తరలిస్తూన్నారని చెప్పారు. దాని ఫలితంగా చెరువులలో నీరు నిల్వ ఉండే పరిస్థితి లేకుండా పోతుందని భవిష్యత్తులో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ మండలంలో తడకమల్ల గ్రామంలో ఉన్న చెరువు భూములను కబ్జా చేస్తున్నారని చెప్పారు. వెంటనే అధికారులు స్పందించి చెరువు కబ్జాల, మట్టితరలింపుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చెరువు లను పూర్తిస్థాయిలో సర్వేలు నిర్వహించి హద్దులు నిర్ణయించాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు



గౌతమ్రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు పరుశురాములు, నాయకులు పగిడోజు రామ్మూర్తి, కన్నెకంటి రామకృష్ణ, ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, దేవయ్య, రామారావు, సీతారాములు, బిక్కన్ సాబ్ పాల్గొన్నారు.

# విత్తనాలు సకాలంలో సరఫరా చేయాలి

మొదటి పేజీ తరువాయి...

సరఫరాపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.రైతుల అవసరాల మేరకు సరఫరా చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.ఎక్కడైనా విత్తనాలు అందుబాటులో లేనట్లయితే మండల వ్యవసాయ అధికారి గాని జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోరారు.వెబ్ ఎక్స్ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# యువకుడు మృతి... వైద్యుల నిర్లక్ష్యం అంటూ ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన



మిర్యాలగూడ, మే 29,( ప్రజా జ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. వైద్యుల నిర్లక్ష్యం కారణంతోటే మృతి చెందినాడు అంటూ మృతుని బంధువులు స్థానికులు పెద్ద ఎత్తున హాస్పిటల్ ఎదుట ఆందోళన కార్యక్రమం చే పట్టిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..
మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన కొండపల్లి శేఖర్ (30) మంగళవారం ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటా హుటిన శేఖర్ ని మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.వైద్యులు చికిత్స అందిస్తామంటూ మభ్యపెట్టి, ఫీజు రూపంలో వేలాది రూపాయలు దండుకొని బుధవారం రాత్రి మృతి చెందాడని తెలిపారు. దీంతో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే శేఖర్ మృతి చెందాడని ఆగ్రహించిన బంధువులు పెద్ద ఎత్తున హాస్పిటల్ వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న వన్ టౌన్ ఎస్ఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా బందోబస్తు నిర్వహించారు. వృత్తిని కుటుంబానికి న్యాయం చేయాలని, వైద్య సేవలు నిర్లక్ష్యం వహించిన డాక్టర్ పై చర్యలు తీసుకో బాధితులు డిమాండ్ చేస్తున్నారు. మృతునికి భార్య ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనపై డాక్టర్ వివరణ కోసం ప్రయత్నం చేయగా స్పందించలేదు.



# గ్రామలలో మూఢనమ్మకాలు విశ్వసించొద్దు

అనంతగిరి మే29 (ప్రజాజ్యోతి): మూఢనమ్మకాలు విశ్వసించొద్దని, మంత్రాలు చేతబడి నమ్మొద్దని మండల ఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు.అమీనాబాద్ గ్రామం లో పోలీసుల కళాభృందం అధ్వర్యంలో మహిళల, విద్యార్థుల రక్షణ, చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటీ అంశాల పై పోలీస్ కళాబృందం సభ్యులు పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే అధ్వర్యంలో గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి అవాంతరాలు సంఘటనలు సంభవించిన చట్టాలను చేతుల్లోకి తీసుకోకుండా వాటిని గౌరవించి పోలీస్ వారికి తెలియపరచాలన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో మూఢనమ్మకాల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దని అన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా పోలీసులను సంప్రదించి సమస్యలు




పరిష్కరించుకోవాలన్నారు.ఆరోగ్యం బాగా లేనప్పుడు డాక్టర్ దగ్గరికి వెళ్ళాలని మూడ విశ్వాసాలను నమ్మి ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో ఎవరినైనా ఉద్దేశించి అభ్యంతరకరమైన పోస్టులు పెట్టరాదని సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఎటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు చెప్పరాదన్నారు.ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని, యువత చెడు వ్యసనాల బారిన పడొద్దని తెలిపారు. చరవాణిలో వచ్చే మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని తెలియజేశారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని కోరారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రవీందర్ నాయక్, హెూమ్ గార్డ్ సంజీవరావు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ,చారి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా

కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు.

ఆలేరు, మే 29, (ప్రజాజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఏ కె ఎమ్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ సందర్భంగా రైతులకు సరిపడా విత్తనాలను సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలని, ఎరువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఫర్టిలైజర్, ఎరువుల దుకాణాలలో నకిలీల బెడద అరికట్టి రైత ులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సబ్సిడీపై అందజేయాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వ ఏర్పాటు అనంతరం రైతులకు అందజేయవలసిన ప్రభుత్వం వాటిని విస్మరించిందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి జూన్ మాసంలోపు రైతుల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను అందజేయాలని పంటలకు సమగ్ర భీమా, రైతుబంధు విడుదల చేస్తూ, వ్యవసాయ పరికరాలను 75% సబ్సిడీపై అందజేయాలని అన్నారు. పంటల ప్రణాళిక సిద్ధం చేసి రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర, బోనస్ ప్రకటించాలని, రైతు విముక్తి చట్టాలను పార్లమెంటులో ఆమోదించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, సన్న బియ్యం కే ఓనర్స్ కాకుండా దొడ్డు బియ్యానికి బోనస్ ప్రకటించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయం సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఏకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల సోమయ్య, కళ్లెపు అడవయ్య, ఇక్కిరీ సహదేవ్, అన్ రెడ్డి బాల్ రెడ్డి, దొంతిరి అంజిరెడ్డి, చీర బోయిన బాలయ్య, మారుజోడు సిద్దేశ్వర్, పంజాల మురళి, మాలోతు మోతిలాల్, ఇక్కిరి సిద్దులు, ఎర్రబెల్లి ఐలయ్య, ఎలగందుల సిద్దులు, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే టీచర్ల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి




కోదాడ టౌన్ మే 29 ( ప్రజా జ్యోతి) : టీచర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ బిక్షం అన్నారు. బుధవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా టిపిటిఎఫ్ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తుందన్నారు. కామన్ స్కూల్ స్థాపననే , శాస్త్రీయ విద్యా విధానం, రాష్ట్రంలో ఉన్న పిల్లలందరికీ ఒకే రకమైన నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆధీనంలోనే విద్య కొనసాగాలని పోరాడుతున్న సంఘం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అన్నారురు.ప్రతి పాఠశాలకు ఒక సర్వీస్ పర్సన్ ను నియమించి పాఠశాలల పారిశుధ్య నిర్వహణ జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కౌన్సిలర్ రామ నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరి రక్షణ కు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న సీనియర్ సభ్యురాలు సిహెచ్ పద్మావతి ని సంఘం పక్షాన ఘనంగా సన్మానించారు.డివిజన్ కార్యదర్శి బడుగుల సైదులు అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏ హనుమంతరావు, సీనియర్ నాయకులు పోటు నరసింహారావు,డి ఎన్ స్వామి,జే ఆర్ కే మూర్తి, దుర్గాప్రసాద్ కొల్లు శ్రీనివాస్ ,నందిపాటి సుధాకర్, ఉమామహేశ్వరరావు,పొదిల్ల కృష్ణయ్య, రామినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు





## చిన్ననాటి మిత్రునికి మేమున్నామంటూ

**అనారోగ్యంతో మృతి చెందిన చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**

కొండమల్లేపల్లి మే 29 ప్రజా జ్యోతి: చిన్ననాటి మిత్రుడి కుటుంబం కష్టాల్లో ఉండటం చూసి వారు తట్టుకోలేకపోయారు. ఇన్నిరోజులు తమతో కలిసి ఉన్న మిత్రుడు ఒక్కసారిగా తమను వదిలేసి దూరంగా వెళ్లిపోయాడని తెలిసినా, అతని కుటుంబం పడుతున్న ఇబ్బందులు చూసి చలించిపోయిన మిగతా స్నేహితులు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. వివరాల్లోకివెళితే కొండ మల్లేపల్లి పట్టణానికి చెందిన జాగటి యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి చిన్ననాటి పదవ తరగతి మిత్రులు బుధవారం రోజు ఆయన కుటుంబ సభ్యులను కలిసి యాభై వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు అనారోగ్యంతో మృతి చెందిన తమ స్నేహితుడి యొక్క కుటుంబానికి తమవంతుగా ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి తమ కుటుంబానికి బాసటగా నిలవడంతో వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని కలిసిన స్నేహితులలో వెంకటమ్మ, హనుమంతు, శ్రీనివాస్, అంజయ్య, వెంకటరమణ, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నడిగూడెం, మే 29, ప్రజా జ్యోతి: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము పాఠశాలలో బుధవారము ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయుల విద్యా బోధనతోనే ఉన్నత స్థాయికి ఎదిగామన్నారు. మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం పట్ల గురువులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. చదువు బోధించిన గురువులైన చాంప్లా, ఎస్ఎన్ మూర్తి, రజిని, కాంపాటి కోటయ్య, శ్రీనివాస చారిని పట్టు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్వప్న, మౌనిక, ఝాన్సీ, మనీషా, రజిత, సునీత, శృతి, నాగశ్రీ,, సంధ్య, రోజా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి



తిరుమలగిరి మే 29 (ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఉపఎన్నిక ముగిసినందున ఎన్నికల కమీషన్ అనుమతితో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సడలింపు తీసుకుని ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది.

ఈనెల 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు యుయస్పిసి, జాక్టో ప్రతినిధులతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జరిపిన చర్చల్లో ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని వెంటనే షెడ్యూల్ విడుదల చేస్తామన్నారు. కానీ నేటివరకు ఎన్నికల సంఘానికి ప్రభుత్వం నుండి లేఖ పంపకపోవటం విచారకరమని టిఎస్ యుటిఎఫ్ నిరసన తెలిపింది.తొమ్మిదేళ్ళుగా పదోన్నతులు, ఆరేళ్ళుగా బదిలీలు లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తీరని నష్టం జరుగుతున్నదని, ఉపాధ్యాయుల పదోన్నతులకు ఏర్పడిన న్యాయపరమైన ఆటంకాలన్ని తొలగిపోయినందున గత అక్టోబర్ లో అర్ధాంతరంగా నిలిపివేసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పునఃప్రారంభించాలని, గత అక్టోబర్ లో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్స్ అందరినీ రిలీవ్ చేసి నూతన పాఠశాలలకు పంపించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను కూడా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు సోమన్న, ప్రధాన వి ఎల్ ఎన్ చారి, జిల్లా కార్యదర్శి ఎస్ సోమయ్య డిమాండ్ చేశారు.

## డివైడర్‌కు ఢీకొట్టి ఇద్దరి మృతి

హుజూర్ నగర్ మే 29 (ప్రజా జ్యోతి) ద్విచక్ర వాహనం డివైడర్ కు ఢీ కొట్టి ఇద్దరు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో చోటుచేసుకుంది. హుజూర్ నగర్ ఎస్సై జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం వెంకట్రామాపురం గ్రామానికి చెందిన కుర్ర సైదులు (40 సం.) అను అతను తన స్వగ్రామంలో జరిగిన గంగమ్మ జాతరకు భార్య కుమార్తే సోమిక తో కలిసి వెళ్లి, జాతర చూసుకొని బుధవారం మధ్యాహ్నం భార్య రామదేవి ని గరిడేపల్లి గ్రామంలో బస్ ఎక్కించి, తన యొక్క %ు+% 29 1915 గల ద్విచక్ర వాహనం పై కుమార్తె సోమిని తమ్ముడు కుమార్తె శ్రీనిధి (10 సం.) ఎక్కించుకొని ముందు లగేజీ బ్యాగ్ లు పెట్టుకొని హుజూర్ నగర్ పట్టణానికి వస్తుండగా మార్గమధ్యలో గోపాలపురం గ్రామంలోకి రాగానే మోటార్ సైకిల్ అదుపు తప్పి డివైడర్ ను గుద్దుకొని సైదులు, శ్రీనిధి అక్కడిక్కడే మరణించగా తీవ్ర గాయాలు అయినా సోమినీ నీ చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారని మృతుని భార్య రమాదేవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి



తుంగతుర్తి మే 29 (ప్రజా జ్యోతి) : ఈనెల 25న ప్రమాదవశాత్తు తాటి చెట్టు ఎక్కి జారి కింద పడడంతో తీవ్ర గాయాలై హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మల్లికార్జున్ గౌడ్ అలియాస్ బాలగాని మల్లయ్య (45) ఈ నెల 25న తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారి కిందపడి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఆసుపత్రికి తరలించారు. ఆయన చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య తో పాటు ఒక కుమారుడు కలడు.

## బ్లడ్ డొనేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



కోదాడ టౌన్ మే 29( ప్రజా జ్యోతి): రక్తదానం ప్రాణదానం తో సమానం అని %ూ%-1 బ్లడ్ డొనేషన్ అధ్యక్షుడు నజీర్ అన్నారు ఈరోజు కోదాడలోని గురవయ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తెల్లబెల్లి గ్రామానికి చెందిన సౌజన్య (సర్జరీ ) పేషెంట్ కు 2 ప్యాకిట్ల ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం పడగా వారు %ూ%-1 బ్లడ్ డొనేషన్ వ్యవస్థాపకులు నజీర్ ను సంప్రదించగా వారు స్పందించి వారి గ్రూపులో సభ్యుడైనటువంటి చిలుకూరుమండలం బేతవోల్ గ్రామానికి చెందిన నెమ్మది అంజి మరియు సోమపంగు నాగరాజు (ఆటో డ్రైవర్లు )తో రక్తదానం చేయించినట్లు తెలిపారు నజీర్ గారు ప్రమాదం లో గాయపడిన వారికీ ఆపదలో ఉన్న వారికీ రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచామన్నారు ఈ కార్యక్రమం లో అయేషా ఫౌండేషన్ అధ్యక్షులు ఇమ్రాన్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చల్లూరులో ప్రజా సేవా సమితి 50కిలోల బియ్యం సాయం

రాజాపేట, మే 29 (ప్రజా జ్యోతి)రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన బైకనీ బీరప్ప చనిపోగా ఆ కుటుంబాన్ని బుధవారం పరామర్శించి నివాలులు అర్పించిన అనంతరం ప్రజా సేవా సమితి తరుఫున 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రజా సేవా సమితి జనరల్ సెక్రెటరీ పోతరాజు శేఖర్ మాట్లాడుతు భైకని బీరప్ప గ్రామం



లో పాల సంఘం అధ్యక్షులు గా పాల సంఘం అభివృద్ధికి విశేష మైన సేవలు చేశారన్నారు , ప్రజా సేవా సమితి కార్యక్రమాలు, ప్రజలకు సేవా చేయుటలో గ్రామ అభివృద్ధి లో ముందు వరుసలో ప్రజా సేవా సమితి ఉంటుదని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమము లో, మాటూరి.బాలరాజు గౌడ్ , భీమాగాని మధు గౌడ్, పోతరాజు. ఎల్లయ్య, కే.నర్సయ్య, ఎర్ర. స్వామీ మరియు కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.




## పిఎసిఎస్ ఛైర్మన్‌పై అవిశ్వాసం

హుజూర్ నగర్ మే 29 (ప్రజా జ్యోతి): హుజూర్నగర్ పిఎసిఎస్ ఛైర్మన్ ఎరగాని శ్రీనివాస్ గౌడ్ పై డైరెక్టర్లు అవిశ్వాసం ప్రకటించడంతో హైకోర్టు ఆదేశాల అనుసారం బుధవారం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ప్రత్యేక సమా వేశాన్ని నిర్వహించి సంఘ డైరెక్టర్లుతో ఓటింగ్ నిర్వహించినట్లు జిల్లా సహకార అధికారి పద్మ తెలిపారు ఫలితాన్ని హైకోర్టు ఉత్తర్వులు వెల్లడిన తరువాత ప్రకటిస్తామని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సుపరిడెంట్ పద్మజ, సిబ్బంది అంబేద్కర్, అంజయ్య, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు అన్నారు.

## ఉత్తమ సేవకు ప్రశంశలు

మోతె మే 29 (ప్రజాజ్యోతి): మోతె ఉత్తమ సేవ కు ప్రశంశలు అందుకున్నట్లు ఏ సి బి లో హెూమ్ వార్డ్ విధులను గత ఐదు సంవత్సరాలుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అయిత బోయిన నాగేష్ సేవలను గుర్తించిన ఏ సి బి డి జి సి వి ఆనంద్ ఐపీయస్ బుధవారం హైదరాబాద్ లోని ఏ సి బి ప్రధాన కార్యాలయంలో ప్రశంశ పత్రం తో పాటు రెండు వేల రూపాయల రివార్డ్ అందుకున్నట్లు నాగేష్ తెలిపారు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నాగేష్ సేవలను మోతె మండల ప్రజలు మోతె గ్రామ ప్రజలు బంధువులు ప్రశంశలు అందిస్తున్నారు



# ఉపాధి హామీ సామాజిక తనిఖీ నిర్వహణ

**ఆలేరులో సామాజిక తనిఖీ నిర్వహణ తనిఖీ సమావేశంలో అధికారులు.**



ఆలేరు, మే,29,(ప్రజాజ్యోతి):ఆలేరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి 01-04-2023 నుండి 31-03-2024 వరకు జరిగిన పనులకు బుధవారం 14వ సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీ లో 331 పనులకు కూలీల వేతనాలు2,20,11,499 ,మెటీరియల్ కి రూపాయలు 6,39,390 లు కలిపి2,26,50,899 రూపాయలు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపారు. ఈ పనులలో జరిగిన తప్పిదాలకు టెక్నీకల్ అసిస్టెంట్ కి 11415,పంచాయితీ కార్యదర్శులకు 5451 రూపాయలు, పీల్డ్ ఆసిస్టెంట్ లకు 789రూపాయలు కలిపి 17655 రూపాయలు పెనాల్టీ విధించినట్లు సంబంధించిన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి సురేష్, ఎంపిడిఓ సత్యాంజనేయ ప్రసాద్, ఏ విఓ చండిరాణి, ఏపీఓ వెంకటకిషన్ రావు, ఎంపీఓ సలీమ్, శ్యామల, సామాజిక తనిఖీ బృందం, టి ఏ లు, సీఓ లు, పంచాయితీ కార్యదర్శిలు, పీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

**ఆత్మహత్య కాదు హత్య అంటున్న కుటుంబ సభ్యులు, టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు**

**మైనర్ ను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడంటూ మృతునిపై ఉదయం టూ టౌన్ స్టేషన్లో కేసు నమోదు**

మిర్యాలగూడ, మే 29,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో జన్మభూమి ఎక్స్ ప్రెస్ రైలు కిందపడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన బుధవారం జరిగింది. రైల్వే పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం కు తన్నీరు సాయికిరణ్ ( 26) గా






పేర్కొన్నారు. సమాచారం అందుకున్న రైల్వే ఎస్సై సాలకమ్మ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా బుధవారం ఉదయం మృతుడు సాయికిరణ్ తన మైనర్ కుమార్తెను ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నాడని,భౌతికంగా దాడి చేయడమే గాక మెడలో బంగారు గొలుసు లాక్కెళ్ళాడంటూ మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ పి. నాగార్జున తెలిపారు. ఈ క్రమంలో సాయికిరణ్ ఆచూకీ కోసం వెతుకుతున్న పోలీసులకు అతని ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో ఆచూకీ లభ్యం కాలేదని సిఐ తెలిపారు. ఈ నేపథ్యంలో సాయి కిరణ్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకుని మృతదేహం వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు, బంధువులుమృతదేహం పై ఉన్న గాయాలపై అనుమానాలు వ్యక్తం చేశారు. సాయికిరణ్ మృతికి బాలిక తండ్రి మరికొందరు కారణమంటూ ఆరోపణలు వ్యక్తం చేశారు. మృతుడు చనిపోయే ముందు తన వాట్సప్ స్టేటస్ లో ఇరువురు వ్యక్తులు తనను బెదిరిస్తున్నారని రాసుకున్నాడని కొద్దిసేపటికి చనిపోయాడని, సాయికిరణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలంటూ కుటుంబ సభ్యులు టూ టౌన్ పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేశారు.



## బియ్యం అందజేత

**ఎల్లయ్య కుటుంబానికి బియ్యం అందజేస్తున్న బీజన భాస్కర్**

ఆలేరు, మే 29, (ప్రజాజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆలేరు పట్టణం ఐదో వార్డు చెందిన పాలేటి ఎల్లయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీజన భాస్కర్ పరామర్శించాడు. బుధవారం ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన మానవ దృక్పదంగా 50 కిలోల మేలు రకం బియ్యం అందజేశారు. ఎల్లయ్య కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాల్గవ వార్డు కౌన్సిలర్ గుత్త సమంత రెడ్డి, జట్ట సిద్దులు, రచ్చ హనుమంతు, అంగిడి ఆంజనేయులు, కందగట్ల నరేందర్, గుజ్జ నగేష్, మెరుగు శ్రీధర్, కొండ కిషోర్, ఆలేటి పాండు, ఆలేటి మైసయ్య, ఆలేటి శ్రీకాంత్, ఎండి బాబా తదితరులు ఉన్నారు.

## విత్తనాల దుకాణాలు తనిఖీ చేసిన ఎఓ సరిత

మిర్యాలగూడ,మే 29, ( ప్రజా జ్యోతి ): నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి జి.సరిత వ్యాపారులను హెచ్చరించారు. బుధవారం పట్టణంలో వివిధ దుకాణాల్లో విత్తనాలు,స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసిన అనంతరం వ్యాపారులతో మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీకే విక్రయించాలని కోరారు.నాణ్యత లేని విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విత్తన ప్యాకెట్లపై ధర ముద్రించి ఉండాలని, కంపెనీ లేబుల్ ఉండాలని కోరారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతు వివరాలు దుకాణదారులు తీసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన రైతులు రసీదు పొందాలని పంట పూర్తయ్యే వరకు రసీదు భద్రంగా ఉంచుకోవాలని కోరారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో ఎమ్మార్పీ, లేబుల్ తదితర వివరాలు చూసుకుని, లైసెన్స్ ఉన్న దుకాణంలో కొనాలని కోరారు.లూజు, గడువు దాటిన విత్తనాలు కొనుగోలు చేయవద్దని రైతులకు సలహా ఇచ్చారు. ప్రతి దుకాణదారుడు విత్తనాల స్టాక్, ధర దుకాణం ముందు బోర్డుపై ప్రదర్శించాలని ఆమె కోరారు.

